మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 15
పేజీలు : 3
మంగళవారం 29 జులై, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




## ఐవీఎఫ్ కోసం వస్తే...
# సరోగసీ వైపు







## సృష్టి కేసు రిమాండ్ రిపోర్టులో మోసాల చిట్టా

- **నమ్రతను 5 రోజుల పాటు పోలీస్ కస్టడీకి**

**టీ మీడియా, జులై 31,హైదరాబాద్:** ఇంటర్మీడియట్ కూడా పాసవ్వని మహిళకు ఫెర్టిలిటి సెంటర్ మేనేజర్ పోస్టు అంతే కాదు హైదరాబాద్, రాజమండ్రి, విజయవాడ, భువనేశ్వర్, కోల్??కతా సెంటర్లకు ఇంచార్జ్ బాధ్యతలు. తాను చేసే అక్రమాలకు పూర్తి సహకారం అందించడంతో విశాఖపట్నంలో సముద్రం వ్యూ పాయింట్లో ఖరీదైన ప్లాటు. ఇదీ సృష్టి ఫెర్టిలిటి సెంటర్ కేసులో నమ్రతతో కలిసి సరోగసి పేరిటి పిల్లల అక్రమ రవాణా వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన కళ్యాణి వ్యవహారం. ఈ కేసులో ఇప్పటికే 8 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. నమ్రత, కళ్యాణి రిమాండ్ రిపోర్ట్?లో పోలీసులు పలు కీలక అంశాలను ప్రస్తావించారు.

### ఐవీఎఫ్ కోసం వస్తే సరోగసీ వైపు మళ్లింపు

ఐవీఎఫ్ చికిత్స కోసం వచ్చిన దంపతులను సరోగసి వైపు మళ్లించి వారిని ఏమార్చి వేరే బిడ్డను అప్పగించాలని చూసిన సృష్టి ఫెర్టిలిటి సెంటర్ వ్యవహారం రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర కలకం సృష్టించింది. కాగా ఈ కేసులో సికింద్రాబాద్ గోపాలపురం పోలీసులు నిందితులను అరెస్ట్ చేసే సమయంలో పోలీసులు కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్ట్?లో పోలీసులు కీలక అంశాలను ప్రస్తావించారు. రాజస్థాన్?కు చెందిన దంపతులు నాలుగేళ్లుగా సికింద్రాబాద్?లో ఉంటున్నారు. సంతానలేమితో మూడేళ్ల క్రితం సికింద్రాబాద్ రెజిమెంటల్ బజార్లోని యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ కేంద్రాన్ని సంప్రదించారని, సరోగసీ ద్వారా పిల్లలకు అవకాశం ఉందని చెప్పినట్లు నమ్రత ఒప్పుకుందని పోలీసులు రిమాండ్ రిపోర్ట్?లో పేర్కొన్నారు.రూ.30 లక్షల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందని వివరించానని, గతేడాది ఆగస్టులో మొత్తం డబ్బు చెల్లించారని ఒప్పుకుందన్నారు. బిడ్డ జన్మించిన తర్వాత తమతో పాటు సరోగసీకి అంగీకరించిన మహిళ డీఎన్ఏ నమూనాలు సేకరించి, పోల్చాలని దంపతులు షరతు విధించారని, వేరే బిడ్డను ఇవ్వడంతో డీఎన్ఏ విషయం నుంచి తప్పించుకుందని పేర్కొన్నారు. ఢిల్లీలో డీఎన్ఏ పరీక్షలు చేయించుకోగా తల్లిదండ్రుల డీఎన్ఏతో బిడ్డ డీఎన్ఏ సరిపోలలేదని, దీంతో తప్పును అంగీకరించి సర్దిచెప్పాలని చూసిందని, దంపతులతో బేరసారాలు జరిపినట్లు నమ్రత రిమాండ్ రిపోర్ట్?లో పేర్కొన్నారు. నమ్రతకు ఆస్పత్రిలో సహకారం అందించేందుకు, ఇక్కడి వ్యవహారాలు, శాంపిల్స్ సేకరణ వంటి అంశాలు చూసేందుకు కల్పన అనే మహిళను నియమించుకున్నట్లు పేర్కొన్నారు. హైదరబాద్ సహా సికింద్రాబాద్ సెంటర్?లో సప్రదించిన దంపతులతో పాటుగా రెండు ప్రాంతాల్లో ఏజెంట్లను పెట్టుకుని అక్రమంగా సరోగసి పేరుతో లక్షలు వసూలు చేస్తున్నట్లుగా పోలీసులు గుర్తించారు.

### కళ్యాణికి కీలక బాధ్యతలు

కీలక నిందితురాలు నమ్రతకు నమ్మిన బంటులా వ్యవహరించి కేసులో ఏ3గా ఉన్న కళ్యాణి రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు పోలీసులు ప్రస్తావించారు. విజయనగరానికి చెందిన కళ్యాణి విశాఖపట్నం మహారాణిపేటలో నివాసం ఉంటోంది. ఎనిమిదేళ్ల క్రితం తండ్రి మృతి చెందడంతో తల్లితో కలసి ఉంటోంది. 2000వ సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసి ఇంటర్మీడియట్?లో చేరింది. మధ్యలో ఆపేసి 2006లో నాగరాజు వివాహం చేసుకుంది. భర్త కూడా మృతి చెందడంతో బతుతెరువు కోసం ఏఎన్ఎం కోర్సు పూర్తి చేసింది. అనంతరం విశాఖపట్నంలోని సృష్టి ఆస్పత్రిలో డాక్టర్ నమ్రత ఇంటర్యూ చేసిన కళ్యాణిని నర్సుగా సెలక్ట్ చేసింది.తన ప్రతిభ చూసి సెంటర్‌కు కళ్యాణిని మేనేజర్‌గా నియమించింది. అంతే కాదు హైదరాబాద్, రాజమండ్రి, విజయవాడ, భువనేశ్వర్, కోల్‌కతా సెంటర్లకు ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించింది. అనంతరం మెల్లగా తన పథకాన్ని నమ్రత కళ్యానికి వివరించింది. సరోగసి పేరుతో డబ్బులు వసూసు చేసి పిల్లలు విక్రయానికి సిద్దంగా ఉన్న వారితో కోఆర్డినేట్ చేసే దందాలోకి దింపింది. ఈ అక్రమ దందాలో కళ్యాణి కీలక పాత్ర వహించింది. ఇప్పటి వరకూ ఇదే తరహాలో పిల్లలను లక్ష రూపాయలకు కొనుగోలు చేసి సరోగసికి ఒప్పించిన తల్లిదండ్రులకు కట్టబెడుతున్నట్లు పోలీసులు రిమాండ్ రిపోర్ట్?లో పేర్కొన్నారు. విచారణలో ఈ విషయాలు ఒప్పుకున్నట్లు ప్రస్తావించారు.కాగా కేసులో కీలక నిందితురాలు నమ్రతను 5రోజుల పాటు కస్టడీకి సికింద్రాబాద్ కోర్టు అనుమతించింది. నిందితులు కళ్యాణి, నమ్రత కుమారుడు జయంత్ కృష్ణ, కల్పనల కస్టడీ పిటిషన్?పై విచారణ కొనసాగుతోంది.

## హిమాచల్‌లో..
# వర్ష బీభత్సం
### 300 రహదారులు బ్లాక్
### 170మంది మృతి

**టి మీడియా, జులై31,ఢిల్లీ బ్యూరో :** గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు ఉత్తరాదీ రాష్ట్రాల్లో బీభత్సాన్ని సృష్టించాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ, రాజస్థాన్?లో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. హిమాచల్? ప్రదేశ్?, రాజస్థాన్?లో భారీ వర్షాల కారణంగా భారీ సంఖ్యలో ప్రాణ నష్టం సంభవించింది. కొండచరియలు విరిగిపడటం వల్ల పలు రహదారులను బ్లాక్ చేశారు. అలాగే మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కరిసే అవకాశముందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది.

**300 రోడ్లు బ్లాక్**

హిమాచల్ ప్రదేశ్ అత్యవసర విపత్తు నిర్వహణ కేంద్రం తెలిపిన వివరాలు ప్రకారం జులై 31 ఉదయం 10 గంటలకు నాటికి మొత్తం 301 రహదారులు ఇప్పటికే బ్లాక్ చేశారు. 436 విద్యుత్ పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతులకు గురయ్యాయి. 254 నీటి సరఫరా పథకాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇక జూన్? 20న మొదలైన వర్షాల కారణంగా మొత్తం 170మంది మరణించారు. కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు , క్లౌడ్ బస్టర్, విద్యుదాఘాతం వంటి ఘటనల కారణంగా 94 మంది మరణించారు. రోడ్డు ప్రమాదాల్లో 76 మంది మృతి చెందినట్లు రాష్ట్ర విపత్తు కేంద్రం తెలిపింది.

వర్షాల కారణంగా 400కు పైగా ఇళ్లు, 1,627 గోశాలలు, రోడ్లు, విద్యుత్ లైన్లు, నీటి వ్యవస్థలతో సహా ప్రభుత్వ ఆస్తులు గణనీయంగా దెబ్బతిన్నాయి. 2,743 హెక్టార్ల పంటలు నాశనమయ్యాయి. 680 ఇళ్లు ధ్వంసమయ్యాయి. 22,900 పశువులు మృతి చెందినట్లు రాష్ట్ర విపత్తు కేంద్రం పేర్కొంది. అలాగే కొండచరియలు విగిపడటం, వరదలకు గురయ్యే ప్రాంతాల్లో అవసరమైతే తప్ప ప్రయామాలు చేయొద్దని రాష్ట్ర విపత్తు కేంద్రం సూచించింది. ప్రస్తుతం పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని, వర్షాల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోందని సూచించిందిపేర్కొంది.



**రాజస్థాన్‌లో 80 మంది మృతి**

ఇక రాజస్థాన్‌లో వచ్చే 48 గంటల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ముఖ్యంగా అజ్మీర్, జయ్?పుర్, బీకానేర్, జోధ్‌పూర్ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కోటా, ఉదయపుర్, భరత్‌పుర్ ప్రాంతాల్లోని కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షం కురవొచ్చని తెలిపింది. ఆగస్టు 1న భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆగస్టు 2 నుంచి తేలిపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని అంచనా వేసింది. రానున్న 24 గంటల్లో తూర్పు రాజస్థాన్?లోని కొన్ని ప్రాంతాలకు వరద ముప్పు పొంచి ఉందని సూచించి. రాజస్థాన్?లోని ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, 12 జిల్లాలకు ఎల్లో అలర్ట్?ను ప్రటించింది. దీంతో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు అధికారులు. కొన్ని ప్రాంతాల్లో ఆగస్టు 2వరకు సెలవులు ప్రకటించారు. రాజస్థాన్?లో జూన్ 15 నుంచి ఇప్పటి వరకు 80మంది మరణించినట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.

**ఢిల్లీలోనూ వానలే**

గత కొన్ని రోజులగా దేశరాజధాని ఢిల్లీలో కూడా వర్షాలు కురుస్తున్నాయి. అయితే గురువారం కూడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ పేర్కొంది. కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. రోజంతా తేలికపాటి జల్లులతో ఉంటుందని అంచనా వేసింది. అటు ఉత్తర్?ప్రదేశ్?లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. రోడ్లన్నీ జలమయ్యాయి.

# మాలేగావ్ పేలుడు కేసు
## ఏడుగురిని నిర్దోషులు: ఎన్ఐఏ కోర్టు

**టి మీడియా, జులై31, ముంబయి :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2008 నాటి మాలేగావ్ బాంబు పేలుళ్ల కేసులో ముంబయిలోని ఎన్ఐఏ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏడుగురు నిందితులను నిర్దోషులుగా తేల్చింది. మాజీ ఎంపీ సాధ్వి ప్రజ్ఞా సింగ్ సహా మిగిలిన నిందితులు నేరం చేశారని చెప్పేందుకు ఎలాంటి ఆధారాలు లేవని వెల్లడించింది.మాలేగావ్‌లో బైకులోనే బాంబు పెట్టినట్లు ఎన్?ఐఏ నిరూపించలేకపోయిందని కోర్టు పేర్కొంది. మాజీ సాధ్వి ప్రజ్ఞాసింగ్‌కు సొంత బైకు ఉన్నట్లు ఆధారాల్లేవని న్యాయస్థానం పేర్కొంది. మరో నిందితుడు కర్నల్ ప్రసాద్ పురోహిత్ ఇంట్లో ఆర్డీఎక్స్ ఉన్నట్లు ఆధారాల్లేవని వివరించింది. ఘటనా స్థలం నుంచి వేలిముద్రలు, డీఎన్?ఏ నమూనాలను సేకరించలేదని తెలిపింది. నిందితుల మధ్య సమావేశాలు జరిగినట్లు, కుట్ర పన్నినట్లు దర్యాప్తు సంస్థ నిరూపించలేకపోయిందని పేర్కొంది. ఈ కేసులో తీవ్రవాద నిరోధక చట్టం చేర్చడానికి వీల్లేదని, అది చెల్లదని తీర్పులో స్పష్టంచేసింది.2008 సెప్టెంబర్ 29న మాలేగావ్‌లో మసీదు వద్ద పార్క్ చేసిన బైకులో బాంబు పేలి ఆరుగురు దుర్మరణం చెందారు. 100 మందికిపైగా గాయపడ్డారు. ఈ కేసులో బీజేపీ నాయకురాలు, మాజీ ఎంపీ ప్రజ్ఞా సింగ్ ఠాకూర్, లెఫ్టినెంట్ కర్నల్ ప్రసాద్ పురోహిత్, రిటైర్డ్ మేజర్ రమేష్ ఉపాధ్యాయ, అజయ్ రాహిర్కర్, సుధాకర్ ద్వివేది, సుధాకర్ చతుర్వేది, సమీర్ కులకర్ణి నిందితులుగా ఉన్నారు. 17 సంవత్సరాల తర్వాత ఈ కేసులో తీర్పు వెలువరించిన ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు నిందితులు అందరినీ నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో 2018లో ప్రారంభమైన విచారణ 2025 ఏప్రిల్ 19న ముగియగా, ఆ రోజే తీర్పును రిజర్వు చేసిన న్యాయస్థానం గురువారం(జులై 31) వెలువరించింది.ఈ కేసును దర్యాప్తు చేసిన ఎన్ఐఏ, నిందితులకు తగిన శిక్ష విధించాలని వాదించింది. ముస్లిం జనాభా గణనీయంగా ఉన్న మాలేగావ్‌లో ఈ పేలుడు ద్వారా ముస్లిం సమాజంలోని ఒక వర్గాన్ని భయభ్రాంతులకు గురిచేయడానికి ప్రయత్నించారని ఎన్ఐఏ ఆరోపించింది. మతపరమైన ఉద్రిక్తతలను సృష్టించడానికి, అంతర్గత భద్రతకు ముప్పు కలిగించడానికి కుట్ర చేశారని ఆరోపించింది. ఇందుకు కచ్చితమైనా, నిరూపించదగిన ఆధారాలు ఉన్నట్లు ఎన్ఐఏ వాదించింది. నిందితులు కుట్రలో నేరుగా పాల్గొన్నారని తెలిపింది. రంజాన్ మాసంలో, నవరాత్రికి ముందు పేలుడు జరపడం ద్వారా ముస్లిం సమాజంలోని మతకలహాల భయం సృష్టించాలనే ఉద్దేశంతోనే నిందితులు ఈ చర్యకు పాల్పడినట్లు ఎన్?ఐఏ తెలిపింది. ఈ కేసును మొదట మహారాష్ట్ర యాంటీ-టెర్రరిజం స్క్వాడ్(ఏటీఎస్) దర్యాప్తు చేసింది. 2011లో ఎన్?ఐఏకు బదిలీ చేసింది. 2018లో ఏడుగురు నిందితులపై అభియోగాలు మోపిన తర్వాత విచారణ ప్రారంభమైంది. విచారణ సమయంలో, ప్రాసిక్యూషన్ 323 మంది సాక్షులను ప్రవేశపెట్టింది. వీరిలో 37 మంది తర్వాత మాట మార్చారు.




# సీఎం చేతికి కాళేశ్వరం నివేదిక..
### కీలక భేటీకి రంగం సిద్ధం

**టీ మీడియా, జులై 31,హైదరాబాద్ బ్యూరో :** కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఇప్పటికే ప్రభుత్వానికి అందింది. ఈ నివేదికపై శుక్రవారం నాడు హైదరాబాద్‌లో కీలక సమావేశం జరగనుందని తెలుస్తోంది. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డికి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎస్ రామకృష్ణారావుతోపాటు ఆ శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బుజ్జా ఈ నివేదికను అందజేయనున్నారు. అనంతరం దీనిపై వీరు చర్చించనున్నట్లు సమాచారం. వచ్చే కేబినెట్ భేటీలో ఈ నివేదికపై చర్చించి.. ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించారు. అందులో భాగంగా మేడిగడ్డ బ్యారేజీని నిర్మించారు. అయితే 2023 ఎన్నికలకు కొద్దిరోజుల ముందు మేడిగడ్డ బ్యారేజీలోని కొన్ని పిల్లర్లు కుంగాయి. లక్షల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ఈ ప్రాజెక్ట్‌లో అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని.. అందుకే ఈ విధంగా జరిగిందంటూ నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ఆరోపణలు గుప్పించాయి.ఈ నేపథ్యంలో తాము అధికారంలోకి వస్తే.. ఈ వ్యవహారంపై విచారణ జరుపుతామని ప్రజలకు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఇంతలో ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఓటరు పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. అనంతరం ఈ వ్యవహారంపై ఉమ్మడి ఏపీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్‌తో కమిషన్‌ను రేవంత్ రెడ్డి ఏర్పాటు చేశారు.2024, మార్చిలో ఈ కమిషన్‌ను ప్రభుత్వం నియమించింది. దాదాపు 15 నెలల పాటు అసిస్టెంట్ ఇంజనీర్ నుంచి ఇంజనీర్ ఇన్ చీఫ్ వరకు, పలువురు ఉన్నతాధికారులు, సిబ్బందిని సైతం ఈ కమిషన్ విచారించింది. అలాగే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు ఈటల రాజేందర్, హరీశ్ రావులను సైతం ఈ కమిషన్ విచారించింది. గురువారం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్.. ఈ నివేదికను నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేశారు.అనంతరం ఆయన.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు అందజేసిన విషయం తెలిసిందే. అయితే తెలంగాణ సచివాలయంలో శుక్రవారం జరిగే కీలక సమావేశంలో జస్టిస్ పీసీ ఘోష్ సైతం హాజరయ్యే అవకాశముందని తెలిస్తుంది. అనంతరం కోల్‌కతాకు పీసీ ఘోష్ బయలుదేరి వెళ్తారనే ప్రచారం సాగుతోంది.



3లో..

## సిగాచి పరిశ్రమ ప్రమాదం
తెలంగాణ హైకోర్టులో పిల్..



# భూదాన్ భూములపై విచారణకు సిద్ధం

- ఆదేశిస్తే కమిషన్ వేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వ

**టీ మీడియా, జులై 31,హైదరాబాద్:**

రాష్ట్రవ్యాప్తంగా భూదాన్ భూములపై విచారణకు సిద్ధమని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. హైకోర్టు ఆదేశిస్తే రాష్ట్రంలో మొత్తం ఎంత భూదాన్ భూమి ఉంది? ఎలా బదిలీ అయిందనే అంశాలపై కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్-1952 ప్రకారం విచారణ కమిషన్ నియమించేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని పేర్కొంది. అయితే నాగారంలోని సర్వే నంబర్ 194, 195 భూములు మాత్రం ప్రైవేటు వ్యక్తులకు చెందినవని, వాటిపై ప్రభుత్వానికి విచారణ కమిషన్ వేసే ఉద్దేశం లేదని తెలిపింది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం




నాగారంలోని సర్వే 181, 182, 194, 195 నంబర్లలో భూదాన్ భూములుగా పేర్కొంటున్న వివాదాస్పద భూములను ఏపీ, తెలంగాణకు చెందిన పలువురు ఐఏఎస్, ఐపీఎసలు రికార్డులు మార్చి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, దీనిపై విచారణ కమిషన్ వేయాలని బిర్ల మల్లేశ్, వడిత్య రాములు అనే వ్యక్తులు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. వీటిపై జస్టిస్ కె. లక్ష్మణ్ ధర్మాసనం బుధవారం విచారణ కొనసాగించింది. భూదాన్ భూముల వివరాలు కోరినా బోర్డు వాటిని అందజేయకపోవడంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ఈ సమాచారం అంతా సీసీఎల్ఏ వద్ద ఉంటుందని భూదాన్ బోర్డు న్యాయవాది తెలపగా.. అక్కడి నుంచి సమాచారం తీసుకుని సమర్పించాలని కోర్టు ఆదేశించింది. ఇప్పటివరకు దాతల నుంచి స్వీకరించిన భూమి ఎంత? పేదలకు పంచిపెట్టిన భూమి ఎంత? బోర్డు వద్ద మిగిలి ఉన్న భూమి ఎంత? అనే వివరాలు ఇవ్వాలని స్పష్టం చేసింది. మరోవైపు భూమి కొనుగోలుదారుల తరఫున సీనియర్ న్యాయవాది పి. శ్రీరఘురాం వాదిస్తూ ఒక ప్రైవేటు వ్యక్తి ప్రైవేటు స్థలం కోసం విచారణ కమిషన్ వేసేలా ప్రభుత్వానికి ఆదేశాలివ్వాలని హైకోర్టును కోరలేరని పేర్కొన్నారు. ధర్మాసనం తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.

## నెరవేరుతున్న సొంత ఇంటి కల

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలుముమ్మరం

**టీ మీడియా, జులై 31,పెబ్బేరు :**



తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లపథకం నిర్మాణం పనులు పెబ్బేరు మున్సిపాలిటీపరిధిలో ముమ్మరమవుతున్నాయి, అందులో భాగంగా వనపర్తిఎమ్మెల్యే శ్రీ తూడి మేఘారెడ్డి గారి ఆదేశాల మేరకు పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డ్ – తిమ్మన్న గారి మాసమ్మ,2వ వార్డ్ – గడ్డమీది శివానిలబ్ధిదారుల ఇండ్లకు పెబ్బేరు మున్సిపల్ వార్డ్ ఇంచార్జి తో కలిసి కాంగ్రెస్ నాయకులు పాల్గొని భూమి పూజ చేసి ఇంటి నిర్మానానికి ముగ్గు పోశారు. ఈ కార్యక్రమం లోసెల్ మాజీ అధ్యక్షులు గంధం రాజశేఖర్,టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, టౌన్ ఉపధ్యక్షులు సునీల్ కుమార్,1,2వ వార్డ్ ఇంచార్జి లు రాజు,గాడిముడి గణేష్,యువనాయకులు వినయ్, సిద్ధి అశోక్,గంధం ఉత్తమ్,జానకి రాముడు, వెంకటయ్య మహిళా నాయకులు ఉతేరమ్మ, రాముడు తదితరులు పాల్గొన్నారు

## కార్మికులను ఒత్తిడికి గురిచేస్తున్న చందన బ్రదర్

- చాలని జీతాలతో ఎక్కువ పని
- ఖండించిన అఖిలపక్ష ఐక్యవేదిక, ప్రజా సంఘాలు

**టీ మీడియా, జులై 31, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలోని చందనా బ్రదర్స్ లో అక్రమంగా ఎలాంటి ప్రకటన లేకుండా ఉద్యోగస్తులను 9 మందిని తీసివేయడాన్నీ ఖండిస్తూ గురువారం అఖిలపక్ష ఐక్యవేదిక, ప్రజా సంఘాలు, పలు పార్టీలు కలిసి చందన బ్రదర్స్ వస్త్ర మందిర్ ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, బిజెపి నాయకులు మధు, సిపిఐ నాయకులు గోపాలకృష్ణ, రమేష్ సిపిఎం నాయకులు రాజు, పరమేశ్వర చారి, సిఐటియు నాయకులు, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలు చిన్న జిల్లాలను స్థావరాలు చేసుకొని కార్పొరేట్ సంస్థలను నెలకొల్పి స్థానిక పేద కార్మికులను పెట్టుకుని చాలీచాలని జీతం ఇస్తూ పని గంటలు ఎక్కువగా పెడుతూ లక్షల లక్షల టార్గెట్ గిరాకీ కావాలని ఒత్తిడి చేస్తూ వేధిస్తున్నారు. అలాగే లేబర్ చట్టాలను తుంగలో తొక్కి వారికి అన్యాయం చేస్తున్నందున అన్ని పక్షాలు కార్మికుల వెంట ఉంటూ వారికి న్యాయం చేసే విధంగా పోరాడుతున్నామని ఇంకొక సారి ఇలా జరిగితే మీ కార్పొరేట్ సంస్థలను ఎవరు కాపాడలేరని హెచ్చరించారు. తొలగించిన కార్మికులను తీసుకునే వరకు అలాగే వారిపై ఎలాంటి కక్ష సాధింపులు చేయకుండా ఉండేందుకు యాజమాన్యాలు. స్వ దస్తూరితో లేఖల ఇవ్వాలని డిమాండ్లతో ధర్నా చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మికులే కాక అన్ని ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు,

## కాంగ్రెస్ నాయకులును తరిమి కొట్టాలి


- జిల్లా పరిషత్ మాజీ చైర్మన్

**ఆర్.లోకనాథ్ రెడ్డి**

**టీ మీడియా, జులై 31, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలో గురువారం బిజెపి వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వార్డు పర్యటనలలో భాగంగా ఐదో వార్డు వశ్యానాయక్, ముందరి తండాలో బిజెపి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై వార్డు పర్యటన చేయడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు ప్రజలతో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రజల సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు క్రిమి కీటకాలతో సీజనల్ వ్యాధితో బాధపడుతు న్నారని, సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో రవాణా వ్యవస్థ దుర్భరంగా ఉందని మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ సరైన రోడ్డు వ్యవస్థను బాగు చేసి ప్రజలను ఇబ్బందుల నుండి కాపాడాలని పేర్కొన్నారు. తండాలోని మెగావత్ హేమ్లు, శారద మెగావత్ కుటుంబాలు మరియు అనేకమంది రేకులు పెంకుల ఇంటిలో నివసిస్తున్నారని ఇందిరమ్మ ఇళ్లకు వారు అర్హులైన కానీ ఇల్లు అందడం లేదని, ప్రమాదంలో రెండు కాళ్ళను కోల్పోయి ఆరేళ్లుగా పూర్తిగా అంగవైకల్యం చెందిన పీర్య నాయక్ పింఛన్ రావడం లేదని, ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న దినేష్ కి అండగా ఉంటూ మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలని ఫోన్ ద్వారా అధికారులకు తెలియజేయడం జరిగింది, అంగన్వాడి సెంటర్ సందర్శించి విద్యార్థులకు పౌష్టికాహారం అందుతుందా లేదని తెలుసుకోవడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఒక్క హామీ కూడా అమలు చేయక పూర్తిగా వైఫల్యం చెందారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తండాలకు ప్రత్యేక నిధులతో తండాల అభివృద్ధికి పాటు పడుతున్నారని రాబోయే మున్సిపాలిటీ ఎలక్షన్లో వార్డు ప్రజలంతా బిజెపికి మద్దతుగా ఉండి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తండాను అభివృద్ధి చేసుకుందామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీశైలం జిల్లా ఉపాధ్యక్షులు ఏ.సీతా రాములు,జిల్లా అధికార ప్రతినిధి %ఆ% జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, జిల్లా అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గోపీనాథ్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు జంగం సురేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సూగురు రాములు, నవీన్ కుమార్, రాయన్న సాగర్, యువమోర్చా పట్టణ అధ్యక్షులు రాజు, ఉందే కోటి అంజి, శ్రీకాంత్, చందు వార్డు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగింది.



## నాగార్జున సాగర్‌కు కొనసాగుతున్న వరద ప్రవాహం..

**టి మీడియా, జులై31,నల్లగొండ:**

నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండటంతో మొత్తం 26 గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్‌కు ఎగువ నుంచి 2,56,453 క్యూసెక్కుల వరద వస్తుంగా, 2,96,522 క్యూసెక్కులు బయటకు వెళ్తున్నది. స్పిల్‌వే గేట్ల ద్వారా 2,78,520 క్యూసెక్కులు వెళ్తున్నది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అందుగులు కాగా, ప్రస్తుతం 585.40 అడుగుల వద్ద ఉన్నది. మొత్తం నీటి నిల్వ 312.04 టీఎంసీలకుగాను 298.5 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.కాగా, సాగర్ నుంచి భారీగా వరద వస్తుండటంతో సూర్యాపేట జిల్లాలోని పులిచింతల ప్రాజెక్టు నిండు కుండలా మారింది. దీంతో అధికారుల ప్రాజెక్టు పది గేట్లను మూడు మీటర్లు ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టుకు 2,51,259 క్యూసెక్కుల నీరు వస్తుండగా అంతే మొత్తంలో దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175.00 అడుగులు. ప్రస్తుత నీటిమట్టం 171.028 అడుగులు. జలాశయం గరిష్ఠ నీటి నిలువ సామర్థ్యం 45.77 టీఎంసీలకుగాను 42.160 టీఎంసీలు ఉన్నాయి. విద్యుత్ ఉత్పత్తి ద్వారా 16,600 క్యూసెక్కులు, లీకేజీ ద్వారా 400 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

## ఐ.టి.ఐలో అత్యాధునిక కోర్సులు

**టీ మీడియా, జులై 31, వనపర్తి బ్యూరో:**



తెలంగాణ ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన తెలంగాణ రైసింగ్ 2047 విజన్ లో భాగంగా టాటా కంపెనీ వారి సయోజన్యంతో ఐ.టి.ఐ లను ఏ.టి.సి (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్) లు గా అభివృద్ధి చేయడం జరిగింది. ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాలలో క్రొత్తగా ప్రవేశ పెట్టిన ఆరు వృత్తి విద్య కోర్సుల అడ్మిషన్స్ రీత్యా పోస్టర్ ఆవిష్కరణ కై వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని గురువారం మర్యాద పూర్వకంగా కలిసి ఈ సందర్భంగా ఐ.టి.ఐ/ ఏ.టి.సి యొక్క వాల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఎమ్మెల్యే కోర్సువివరాలు,ఏ.టి.సి. నిర్మాణపనులనుగూర్చి అక్కడికళాశాలలోగల అవసరాలనుగూర్చి కళాశాలప్రిన్సిపాల్తో చర్చించడం జరిగింది. అందుకుగానుఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల ప్రిన్సిపాల్ కే. రమేష్ బాబు, కళాశాల బృందం, ఎన్ఎస్యుఐ జిల్లా నాయకులు శ్రీకాంత్ , శేషాంక్ సాగర్ , అనిల్ కుమార్ , ఎంజీ నబీల్ , కె శివ పాల్గొన్నారు.




## విధులకు ఆటంకం : కేసు నమోదు

- సి.ఐ బి.రాజేశ్వరరావు

**టీ మీడియా,జులై 31గోదావరిఖని :**

రామగుండం పోలీస్ కమిషనరేట్,పెద్దపల్లి జోన్ రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా,ట్రాఫిక్ కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తుండగా విధుల్లో భాగంగా హెల్మెట్ లేనద్విచక్రవాహనాలక ్కెమెరాతోఫోటోలు తీస్తుండగా,నడుచుకుంటూ వెళ్తున్న గోదావరిఖని, పవర్ హౌస్ కాలనీకి,చెందిన అనుమాల మనోజ్ కుమార్ తండ్రి/శ్రీనివాస్,28 సం,మున్నూరు కాపు,ఆర్/ఓ పవర్హౌస్కాలనీ,గోదావరిఖని, చెందిన వ్యక్తి ఫోటోలు బాగా తీయు,మీకు బాగా బలిసి ఫోటోలు తీస్తున్నారు,ఇంకా ఎన్ని ఫోటోలు తీస్తావ్ అంటూ అనవసరంగా ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ విధులకు ఆటంకం కలిగిస్తూ, దురుసుగా ప్రవర్తిస్తూ, ఇష్టంవచ్చినట్టు బూతులతిడుతూ, ఇంకోసారిఫోటోలతీయద్దని బెదిరించినారు. కానిస్టేబుల్ఫిర్యాదుచేయగ ావన్టౌన్ సీ ఐఇంద్రసేనారెడ్డి, ఆదేశానుసారం వన్ టౌన్ ఎస్.ఐ భూమేష్ కేసు నమోదు చేసుకొని,దర్యాప్తు చేస్తున్నాడు. ఎవరైనా ట్రాఫిక్ పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన ఎడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.



## విద్యార్థులు రోడ్డెక్కిన ఘటన

- వార్డెన్, సూపర్‌వైజర్ సస్పెన్షన్

**టీ మీడియా, జులై 31,జోగులాంబ గద్వాల :**

జిల్లాలోని ఉండవెల్లి మండలం అలంపూరు చౌరస్తాలో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలపై విద్యార్థులు రోడ్డెక్కిన ఘటనపై జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ సీరియస్ అయ్యారు. సమస్యలపై నిర్లక్ష్యం వహించిన డిప్యూటీ వార్డెన్ రజిత, సూపర్‌వైజర్ నవీన్‌ను సస్పెన్షన్ ) చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ , గార్డెన్ హౌజ్ మాస్టర్‌లకు మెమోలు జారీ చేశారు. పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులు పాఠశాలలో నెలకొన్న సమస్యలను విన్నవించేందుకు సుమార్ ఏడు కిలోమీటర్లు జాతీయ రహదారిపై నడుచుకుంటూ కలెక్టరేట్‌కు బయలు దేరారు. వారిని పోలీసులు, అధికారులు అడ్డగించినా కాని పాదయాత్రను నిర్వహించారు. చివరకు పోలీసుల సూచనతో డీసీఎంలో ఎక్కిన విద్యార్థులను పాఠశాలకు తీసుకెళ్లారు. అనంతరం విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. సీఐతోపాటు తాసీల్దార్లు ప్రభాకర్, జ్యోషి విద్యార్థుల సమస్యలను విన్నారు. 5 తరగతి నుంచి ఇంటర్ వరకు 635 మంది విద్యార్థులు చదువులు సాగిస్తున్నామని , పాఠశాలలో విద్యార్థుల కనీస వసతులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. ప్రధానంగా తాగునీరు, మరుగుదొడ్లు లేక ఇక్కట్లు పడుతున్నామని కన్నీరు పెట్టుకున్నారు. బిల్డింగ్ యజమాని ధర్మారెడ్డి విద్యార్థులకు కల్పించాల్సిన వసతులను కల్పించకుండా నిత్యం పాఠశాలలో ఉంటూ విద్యార్థులను ఇష్టమొచ్చిన్నట్లుగా కొడుతున్నాడని, ఫిర్యాదు చేశారు. సీఐ రవిబాబు మాట్లాడుతూ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని మీ సమస్యలు త్వరలో పరిష్కరించేందుకు చ ర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు . విద్యార్థుల సమస్యలను తెలుసుకున్న కలెక్టర్ ముందుగా డిప్యూటీ వార్డెన్ , సూపర్‌వైజర్‌లను సస్పెన్షన్ చేస్తూ మరో ఇద్దరికి మెమోలు జారీ చేశారు.




## సమస్యల పరిష్కారమే ధ్యేయం

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**టీ మీడియా, జులై 30, మేడ్చల్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అదే విధంగా పలు ప్రాంతాలలో జరగబోయే వివిధ శుభకార్యాల వేడుకలు, బోనాల ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.




## రిజర్వేషన్లకు చట్టబద్ధత చేయాలి

- టీజేఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు

**టీ మీడియా, జులై 31, వనపర్తి బ్యూరో:**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు రక్షణ కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టం చేయాల్సింది పోయి మీన వేషాలు లెక్కవేస్తుంది కావున కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ జన సమితి పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు యం.ఏ ఖాదర్ పాష డిమాండ్ చేశారు. అలాగే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ శాసనసభ ఆమోదించిన బిల్లును ఆమోదించడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేయకుండా పార్లమెంట్ లో చట్టం చేసి తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలని కోరుతున్నాం. బి. సి రిజర్వేషన్లపై, బిజెపి.వాదన అసంబద్ధమైనది. రాష్ట్ర ప్రజలు ఎన్నుకున్న రాష్ట్ర ప్రభుత్వం తయారుచేసిన విధానాలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి ఆమోదించకపోవడం ఫెడరేషన్ స్ఫూర్తికి విరుద్ధం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పినట్లు ప్రజాస్వామ్యం అంటేనే ప్రజల భాగస్వామ్యం నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ సమాజంలో ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రజా భాగస్వామ్యాన్ని విస్తరించడానికి రిజర్వేషన్లు కీలకము ఈ రిజర్వేషన్లు అమలు చేసి ప్రజల భాగస్వామ్యం చేయకపోవడం అప్రజాస్వామికమే. ఈ సమావేశంలో పిక్కిలి బాలయ్య, మండల అధ్యక్షులు శాంతారామ్ నాయక్ టౌన్ ప్రధాన కార్యదర్శి కె రమేష్ పాల్గొన్నారు.



## వివాహానికి ఆర్థిక సహాయం

**టీ మీడియా ఆగస్టు 1, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గొబ్బూరు మన్యం చనిపోవడంతో మన్నెం కూతురు వివాహానికి తమ వంతు సహాయంగా ముదిరాజ్ సంఘం వారు చందా రూపకంగా 55000 /-వేల రూపాయలు మన్నెం భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ శ్రీనివాసులు, మనీష్, చంద్రయ్య, అబ్దుల్లా, బాలయ్య, మన్యం తదితరులు పాల్గొన్నారు.




## సిగాచి పరిశ్రమ ప్రమాదం

### తెలంగాణ హైకోర్టులో పిల్..

**టి మీడియా, జులై31,హైదారాబాద్:**

తెలంగాణ రాష్ట్రంలో సంచలనం రేపిన సిగాచి పరిశ్రమ ఘోర పేలుడు ప్రమాదంపై తెలంగాణ హైకోర్టులో పిల్ దాఖలు అయ్యింది. సిగాచి పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించలేదని న్యాయవాది కె.బాబూరావు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీంతో సిగాచి పరిశ్రమ ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశించింది. పేలుడు ఘటనలో ఇంకా 8 మంది ఆచూకీ లభించలేదని ఫిటిషన్‌లో పేర్కొన్నారు బాబూరావు. బాధితులకు ప్రకటించిన పరిహారం ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని స్పష్టం చేశారు. సిగాచి పరిశ్రమ యజమానిని ఇప్పటివరకూ అరెస్టు చేయలేదని.. ప్రమాదంపై సీఎం ఏర్పాటు చేసిన కమిటీ నివేదిక బయటపెట్టాలని పిటిషనర్ డిమాండ్ చేశారు. పటాన్‌చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి పరిశ్రమలో జూన్ 30న సంభవించిన ఘోర పేలుడు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు, గాయపడిన వారికి న్యాయం చేయాలని పిటిషనర్ కోరారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 143మంది కార్మికులు ఉన్నారని సిగాచి పరిశ్రమ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొందని ఆయన తెలిపారు. అయితే, వాస్తవానికి 163 మంది కార్మికులు ఉన్నారని సెక్యూరిటీ గేటు వద్ద ఉన్న రిజిస్టర్లు, సీసీటీవీ రికార్డులు ధృవీకరిస్తున్నాయని వెల్లడించారు. గల్లంతైన 8 మంది కార్మికులకు సంబంధించి వారి మృతదేహాలు లభ్యం కానప్పటికీ వారిని మరణించిన వారి కిందనే ప్రకటించి పరిహారం అందించాలని కోరారు. ఈ దుర్ఘటనలో బాధితులకు పూర్తి సత్వర న్యాయం జరగాలని, భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా పటిష్ట భద్రతా ప్రమాణాలు అమలు చేయాలని కోర్టుకు కె.బాబూరావు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.కోటి పరిహారం విషయంలో క్లారిటీ లేదని, విచారణ వేగవంతం చేసి నిందితులను అరెస్టు చేయాలని పిల్‌లో పేర్కొన్నారు. కాగా, సిగాచి పరిశ్రమ ఘటన తెలంగాణ రాష్ట్రం వారికే కాకుండా వివిధ రాష్ట్రాలకు చెందిన కార్మికుల కుటుంబాలకు కన్నీటి కథలను మిగిల్చింది.